క్లుప్తంగా

గురజాడ పురస్కారం అందుకున్న మోదుగల



పురస్కారం అందుకుంటున్న సుబ్బారావు

పర్చూరు (చినగంజాం): విశ్వకవి గురజాడ వెంకట అప్పారావు 162వ జయంతి సందర్భంగా చెరుకూరు గ్రామానికి చెందిన తెలుగు భాషోపాధ్యాయుడు మోదుగల సుబ్బారావుకు గురజాడ పురస్కారం లభించింది. గురజాడ ఫౌండేషన్ (యూఎస్‌ఏ) వారు గురజాడ స్ఫూర్తి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం 2023తో విశాఖ పట్నంలో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రశంస పత్రం, జ్ఞాపిక, నగదు అందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పేరం సుబ్బారావు, మిత్రులు మోదుగులను అభినందించారు.

సర్వేతో వ్యాధులకు చెక్



సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో కృష్ణ

బల్లికురవ: ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటి సర్వేతో వ్యాధిగ్రస్తులకు చెక్ పెట్టవచ్చవని ఎంపీడీవో సీహెచ్ కృష్ణ అన్నారు. గురువారం ఉప్పుమాగులూరు-2 సచివాలయ పరిధిలో జరుగుతున్న సర్వేను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం గుంటుపల్లి గ్రామంలోని సచివాలయం జగనన్న కాలనీ లేఅవుట్ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు.

ఆదిపూడి (కారంచేడు): జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేద ప్రజలందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని బాపట్ల జిల్లా సహకార శాఖాధికారి, మండల ప్రత్యేక అధికారి కేవీ రామారావు అన్నారు. గురువారం ఆయన మండలంలోని ఆదిపూడి, తిమిడెదపాడు గ్రామాల్లో జరుగుతున్న డోర్ టూ డోర్ సర్వేను క్షుణ్ణంగా పరిశీలించారు.

జగనన్నతోనే ముస్లిం సమస్యల పరిష్కారం



మాట్లాడుతున్న జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్

అద్దంకి: సీఎం జగన్ మోహన్‌రెడ్డితోనే ముస్లింల సమస్యలకు పరిష్కారం సాధ్యమని జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ షేక్ ఇమాం హుస్సేన్ అన్నారు. గురువారం సంతమాగులూరు మండలంలోని మసీదులను సందర్శించి ముస్లింలతో మాట్లాడారు. రాష్ట్రంలో జగనన్న ముస్లింల చేయూతకు, అభివృద్ధికి ఎంతో సహకరించారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరక్టర్ ముట్లపూడి బాజీవలి, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు సజీర్ అహమ్మద్, గడ్డం మస్తాన్‌వలి, కొమ్మాలపాడు వైఎస్సార్ సీపీ నాయకుడు షేక్ ఫరీద్, ఖాసిం సైదా, రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలి

చీరాల అర్బన్: చదువుతో పాటు ఆటల్లోనూ రాణించి విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఎస్‌ఆర్‌పీఎం హైస్కూల్ ఆవరణలో నియోజకవర్గ స్థాయి ఉన్నత పాఠశాలల ఆటల పోటీల నిర్వహణకు, క్రీడాకారుల ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్, ఎంఈఓ పి.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. చీరాల మండలం ఈపూరుపాలెం బాలికోన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలిని సన్మానించారు. అలానే సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ సుందరరామిరెడ్డిని సన్మానించారు.

పీఈటీ రోజ్ హెల్మాకు సత్కారం



రోజ్ హెల్మాను సత్కరిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు

చీరాల రూరల్: ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన ఈపురుపాలెం బాలికోన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వర్తిస్తున్న ఎస్. రోజ్ హెల్మాను గురువారం స్థానిక ఎస్‌ఆర్‌అండ్‌పీఎం ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు, సహచరులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ పి. రామచంద్రారెడ్డి హాజరయ్యారు. హెచ్‌ఎం వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు పి. సుందరరామిరెడ్డిని సహచరులు శాలువాతో సత్కరించారు.

గంగమ్మను చేరుతున్న గణనాథుడు



మార్టూరులో వినాయక నిమజ్జనంలో పాల్గొన్న మహిళలు



చినగంజాం: నిమజ్జనానికి తరలుతున్న వినాయకుడు



కేవీపాలెంలో రూ. 2.25 లక్షలకు కైవసం చేసుకున్న లడ్డును తీసుకెళ్తున్న రామారావు



చీరాలలో ప్యాకెట్లతో అలంకరించిన వినాయకుడు

- తీరంలో నిమజ్జనాల సందడి
- ప్రత్యేక బందోబస్తు నిర్వహించిన మెరైన్, సివిల్ పోలీసులు

చీరాల టౌన్: వినాయక చవితి చలువ పందిళ్లల్లో ఏర్పాటు చేసిన గణనాథులు నిమజ్జనాలకు తరలి వెళ్తున్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లోని వీధుల్లో నెలకొల్పిన పందిళ్లలోని గణనాథులను డీజే పాటల హోరుతో యువకుల నృత్యాలు, గులాములు చల్లుకుంటూ ఊరేగించారు. అనంతరం నిమజ్జనం కోసం వాడరేవు సముద్ర తీరానికి తీసుకువచ్చారు. అలానే నియోజకవర్గంతో పాటుగా పర్చూరు, అద్దంకి, చిలకలూరిపేట, నర్సరావుపేట నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణనాథులను తప్పెట్ల ఊరేగింపుల అనంతరం గంగ ఒడిలోకి వాడరేవు తీసుకువచ్చి నిమజ్జనం చేస్తున్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణనాథులను వాడరేవులోని సముద్రంలో నిమజ్జనం చేస్తుండగా తీరం అంతా హోరెత్తిపోతుంది. చీరాల డీఎస్పీ ప్రసాదరావు ఆధ్వర్యంలో మెరైన్ ఎస్సై పసుపులేటి సుబ్బారావు, సివిల్, మెరైన్, ఏఆర్ పోలీసులు, గజ ఈతగాళ్లతో బందోబస్తు నిర్వహిస్తూ ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపడుతున్నారు. సముద్రంలో లోతుకు వెళ్లకుండా చర్యలు చేపట్టారు.

కేవీపాలెంలో రూ.2.25 లక్షలు పలికిన గణనాథుడి లడ్డు..

బల్లికురవ: ఐదురోజుల పాటు అర్చనలు, అభిషేకాలు, రాత్రిళ్లు భజనలు అందుకున్న గణనాథులకు గురువారం ఘనంగా వీడ్కోలు పలికారు. మండలంలోని కొమ్మినేని వారిపాలెంలో నేటి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి ముందు ఉంచిన లడ్డును గ్రామానికి చెందిన గోగినేని రామారావు రూ. 2.25 లక్షలకు లడ్డు దక్కించుకున్నారు. అనంతరం గణనాథుడిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ట్రాక్టర్‌లో గ్రామోత్సవం నిర్వహించి నిమజ్జనం చేశారు. అంబడిపూడి, గుంటుపల్లి, నక్కబొక్కలపాడు, కొప్పరపాలెం గ్రామాల్లోని గణనాథులను జై బోలో.. గణేశ్ మహారాజ్‌కి జై అంటూ నిమజ్జనానికి తరలించారు.

మేదరమెట్ల: గ్రామంలోని అనీషా స్కూల్ సమీపంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని గ్రామంలో ఊరేగింపు నిర్వహించి నిమజ్జనానికి తరలించారు.

చినగంజాం/మార్టూరు: మండలంలోని శాంతినగర్, మున్నం వారిపాలెం, సోపిరాల తదితర గ్రామాలకు చెందిన వినాయక విగ్రహాలను భక్తులు ఊరేగింపుగా తీసుకొని వెళ్లి సముద్ర తీరంలో నిమజ్జనం చేశారు. ఊరేగింపులో యువకులు, మహిళలు, చిన్నారులు విరివిగా పాల్గొన్నారు. రంగులు చల్లుకుంటూ, చిందులు వేస్తూ అత్యంత ఉత్సాహంగా ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. చినగంజాంలోని ప్రధాన వీధులన్నీ డీజే సౌండ్స్‌తో అదిరిపోయాయి. ఊరేగింపులను చూసేందుకు దారిపొడవున ప్రజలు బారులు తీరారు. ఉరేగింపు నిర్వాహణలో ఒకరినొకరు పోటీ పడ్డారు.

మార్టూరులోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం, హైటెక్ రోడ్డులో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను మార్టూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సాయికృష్ణ కోలాట బృందం ఆధ్వర్యంలో నిమజ్జనానికై చీరాల వాడరేవుకు తరలించారు. స్థానిక కూరగాయల మార్కెట్, కాకతీయ నగర్ కాలనీలలో ఏర్పాటు చేసిన విగ్రహాలను డప్పు కళాకారుల బృందం, డీజే సౌండ్ సిబ్బందితో గ్రామంలో ఊరేగింపు నిమజ్జనానికి చీరాల వాడరేవుకు తరలించారు.

చీరాల అర్బన్: చీరాల ఆర్‌ఆర్ రోడ్డులోని కెనరా బ్యాంకు వద్ద గల లక్ష్మీ పావని గోల్డ్ హౌస్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం ఆకట్టుకుంటోంది. గురువారం వినాయకునికి బూస్ట్, హార్లిక్స్, బ్రూ, తాజ్‌మహల్ టీ ప్యాకెట్లు, మ్యాగీ, న్యూడిల్స్ తదితర ప్యాకెట్లతో వినాయకుని ప్రతిమకు అందంగా అలంకరించారు. వినాయకునికి పూలతో పాటు ప్రతిరోజూ ఒక్కో విధంగా అలంకరణలు చేయడంతో అందరిని ఆకర్షిస్తోంది.



వాడరేవులో బందోబస్తు నిర్వహిస్తున్న మెరైన్ ఎస్సై సుబ్బారావు, సిబ్బంది



వాడరేవులో గంగఒడికి చేరుతున్న గణపయ్య



వాడరేవులో వినాయకుడి ప్రతిమను తీసుకువెళ్తున్న భక్తులు



మేదరమెట్లలో డ్యాన్స్ చేస్తున్న చిన్నారులు

ప్రజా సమస్యలపై అధికారులు స్పందించాలి



పార్టీ కార్యాలయంలో సమస్యలు తెలుసుకుంటున్న ఆమంచి



లబ్ధిదారులకు చెక్ అందజేస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి

- నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి

పర్చూరు (చినగంజాం): ప్రజా సమస్యలపై వచ్చే ఫిర్యాదుల అర్జీలపై అధికారులు స్పందించి వెంటనే పరిష్కరించాలని పర్చూరు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ సూచించారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉన్నారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన పలు రకాల అర్జీలను ఆయన స్వీకరించి వాటికి సంబంధిత అధికారులకు పంపించారు. అర్జీలను వెంటనే పరిష్కరించాలని ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎలాంటి సమస్య తలెత్తినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆయన కార్యకర్తలతో అన్నారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు కోసం మండలంలో జరుగుతున్న ఓటర్ల విచారణకు అందరు సహకరించాలని కోరారు. అనంతరం లబ్ధిదారులకు రూ 3,60 లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తోకల కృష్ణమోహన్, ఉప్పలపాటి చెంగలయ్య, అడపా సుధాకర్‌రెడ్డి, తులసీ నాగమణి,గోరంట్ల శివకుమారి, ఎర్రాకుల తిరుమలేశ్వరరావు, జంగా అనిల్, ఆకుల హేమంత్, గాదె సురేష్, షేక్ గాలిబ్, షేక్ కాలేష, రవీంద్ర పాల్గొన్నారు.

సుబ్బారెడ్డి మృతి పార్టీకి తీరని లోటు



సుబ్బారెడ్డి మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఆమంచి

పర్చూరు (చినగంజాం): వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, వైఎస్సార్ వీరాభిమాని వల్లభరెడ్డి సుబ్బారెడ్డి (78) మృతి చెందారు. గురువారం ఉదయం గుండెపోటు రావడంతో ఆయన స్వగ్రామమైన నూతలపాడులోనే తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సుబ్బారెడ్డి నూతలపాడు సర్పంచ్‌తో పాటు పలు పార్టీ పదవులను అలంకరించారు. అతనికి ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పలు రకాల రాజకీయ ఉపన్యాసాలతో అందరినీ ఆకట్టుకునే స్వభావం ఉన్న సుబ్బారెడ్డి మృతిపై పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న పర్చూరు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ సుబ్బారెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయనతో తనకున్న అనుబంధం గురించి కుటుంబ సభ్యులతో గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర రైతు సాంకేతిక విభాగం అధ్యక్షుడు ఎంవీఎస్ నాగిరెడ్డి సుబ్బారెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతదేహాన్ని సందర్శించిన వారిలో అద్దంకి మాజీ ఎంపీపీ వైవీ భద్రారెడ్డి, భవనం రాజగోపాల్ రెడ్డి, ఎర్రం లక్ష్మారెడ్డి, అంజిరెడ్డి, బ్రహ్మారెడ్డి, సుధాకర్ రెడ్డి నాయకులు తదితరులు ఉన్నారు.

పేద కుటుంబాలకు అండగా వైఎస్సార్ బీమా



బీమా సాయాన్ని అందిస్తున్న నాయకులు

చీరాల టౌన్: అనారోగ్యంతో మరణించిన కుటుంబ పెద్దను కోల్పోయిన బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా ఆదుకుని అండగా నిలుస్తుందని సచివాలయాల కన్వీనర్లు షేక్ బాబు, షేక్ మస్తాన్ అన్నారు. మండలంలోని ఈపురుపాలెం పీర్లచావిడికి చెందిన షేక్ హుస్సేన్ అనారోగ్యంతో మృతి చెందాడు.మృతుడు వైఎస్సార్ బీమా పథకంలో సభ్యుడు కావడంతో మట్టి ఖర్చుల కోసం మంజూరైన రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రవీణ్ మృతుడి భార్య జహెరూన్‌కు అందించారు. కార్యక్రమంలో వలంటీర్ షరీఫ్, వైఎస్సార్ సీపీ నాయకులు ఉన్నారు.

యద్దనపూడి ఎస్సైగా నాగశ్రీను

యద్దనపూడి: యద్దనపూడి ఎస్సైగా నాగ శ్రీను నియమితులయ్యారు. ఈయన వెదుళ్లపల్లి పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై యద్దనపూడి వచ్చారు. ఇంతవరకు ఇక్కడ పనిచేసిన కట్టా అనూక్ వీఆర్‌కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో నాగ శ్రీను బాధ్యతలు చేపట్టనున్నారు.

జీవాల పెంపకంలో జాగ్రత్తలు అవసరం

చీరాల టౌన్: పాడి పశువుల పెంపకంలో, జీవాల ఆరోగ్యంపై పశుపోషకులు జాగ్రత్తగా ఉండటం వలన జీవాలకు సీజనల్ వ్యాధులు దరిచేరవని ఈపురుపాలెం పశువైద్యురాలు పావని అన్నారు. గురువారం మండలంలోని బోయినవారిపాలెం గ్రామంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి 39 గేదెలకు గర్భకోశ వ్యాధుల చికిత్సలు, 19 గొర్రెలు, 18 దూడలకు, పాడి పశువులు 25కు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా పశువైద్యురాలు పావని మాట్లాడుతూ రైతులకు వ్యవసాయం, పశువుల పెంపకం ముఖ్యమైనవని పాడి పశువుల పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవడంతో పాటుగా క్రమం తప్పకుండా చూడి పరీక్షలు చేయించాలన్నారు. కార్యక్రమంలో పశువైద్యశాల సిబ్బంది, పశుపోషకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

అద్దంకి రూరల్: పట్టణంలోని 20 వవార్డులోని ఊరచెరువుకట్ట వద్ద జరుగుతున్న పలు అభివృద్ధి పనులను రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ అద్దంకి అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, పార్టీ పట్టణ అధ్యక్షుడు కాకాని రాధ కృష్ణమూర్తి, వార్డు కౌన్సిలర్‌లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

చికెన్ సెంటర్‌లో దొంగలు పడ్డారు..



చోరీ జరిగిన చికెన్ దుకాణం

జే.పంగులూరు: చికెన్ సెంటర్‌లో దొంగలు పడి కోళ్ల దొంగతనం చేశారు. ఈఘటన మండల పరిధిలోని ఇండియన్ గ్యాస్ గోడౌన్ సమీపంలో కేవీఎస్ చికెన్ సెంటర్ నందు గురువారం రాత్రి చోరీ జరిగింది. బాధితుడు చికెన్ సెంటర్ యజమాని స్వర్ణ కోటేశ్వరావు కోటేశ్వరావు మేరకు గత మూడేళ్ల నుంచి గ్యాస్ గోడౌన్ సమీపంలో చికెన్ దుకాణం నిర్వహిస్తున్నాడు. ఎప్పటిలాగే బుధవారం రాత్రి దుకాణం 10 గంటలు నిర్వహించి మూసేశాడు. గురువారం ఉదయం చికెన్ దుకాణం వద్ద వెళ్లగా తాళం పగులగొట్టి తలుపు తీసి ఉండటం గమనించాడు. లోపలికి వెళ్లి చూడగా రెండు సిలిండర్లు, 52 ఫారం కోళ్లు, రెండు నాటు కోళ్లు, టీవి, ఎలక్ట్రానిక్ కాటా, సీసీ కెమెరాలు దొంగిలించి ఉండటాన్ని గమనించాడు. వీటి విలువ సుమారు రూ. 40 వేలు ఉంటాయని తెలిపాడు. ఈఘటనపై రేణింగవరం పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేశాడు.

జాబ్ మేళాలో 24 మంది ఎంపిక

చీరాల అర్బన్: పట్టణంలోని వైఏ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో గురువారం జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహించారు. అమెజాన్ కంపెనీలో ప్రొడక్షన్ ఆపరేటర్స్, స్మార్ట్ మొబైల్ కంపెనీలో అసెంబ్లెర్లుగా పనిచేయడానికి ఇంటర్వ్యూలను నిర్వహించారు. మొత్తం 53 మంది అభ్యర్థులు హాజరుకాగా వీరిలో 24 మంది ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ సిహెచ్ రమణమ్మ తెలిపారు. శ్రీసిటిలోని స్మార్ట్ మొబైల్ కంపెనీలో అసెంబ్లెర్‌లుగా ఉద్యోగం సాధించిన వారికి ప్రారంభ వేతనం రూ.13740 ఉంటుందని జేకేసీ మెంటార్ ఎస్‌వీ సుబ్బారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో స్మార్ట్ మొబైల్ కంపెనీ హెచ్‌ఆర్ కె.సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు

వేటపాలెం: జగనన్న సురక్ష కింద ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని వైద్యాధికారి శ్యాంసన్ తెలిపారు. కొత్తపేట పంచాయతీ రోశయ్య కాలనీలో ఉచిత వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. 42 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. బీపీ, షుగర్, పరీక్షలు నిర్వహించారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి వెంకటేశ్వర్లు వైద్యశిబిరాన్ని పరిశీలించారు.

మార్టూరు తహసీల్దార్‌గా సుజాత

మార్టూరు: మండల నూతన తహసీల్దార్‌గా కే సుజాత గురువారం సాయంత్రం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. బాపట్ల భూ విభాగంలో ఇప్పటి వరకు బాధ్యతలు నిర్వహించిన సుజాత బదిలీలో భాగంగా మార్టూరు రాగా ఇక్కడ తహసీల్దార్‌గా ఇప్పటి వరకు బాధ్యతలు నిర్వహించిన సురేష్‌బాబు బాపట్లలోని సుజాత స్థానంలో బదిలీపై వెళ్లారు. తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన సుజాతను ఆర్‌ఐ బాషా, ఇతర ఉద్యోగులు అభినందించారు.

ట్రాన్స్‌ఫార్మర్ దొంగల అరెస్టు

జే.పంగులూరు: ట్రాన్స్ ఫార్మర్ దొంగలైన తండ్రీకొడుకులిద్దరిని పోలీసులు అరెస్టు చేసి, కోర్టుకు హాజరు పరిచారు. రేణింగవరం పోలీసుల వివరాల మేరకు.. గతేడాది మండలంలో పలు గ్రామాల్లోని పంట పొలాల్లో రాగితీగలు, ట్రాన్స్‌ఫార్మర్ చోరీలు ఎక్కువ అయినట్లు తెలిపారు. ఈ విషయమై అనేక మార్లు రైతులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గురువారం మండల పరిధిలోని అలవలపాడు క్రాస్ రోడ్డు వద్ద దొంగిలించిన రాగితీగలు సంచుల్లో ఉంచి అమ్ముకొని వద్దామని చీమకుర్తికి చెందిన నాగులూరి యాకాబు, నాగులూరి ఏసు తండ్రీకొడుకులిద్దరు ఆటో కోసం ఎదురు చూస్తున్నారు. గమనించిన పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు తండ్రీకొడుకులు జులాయిగా తిరుగుతూ చెడు వ్యసనాలకు అలవాటు పడి ఇద్దరు ఒకటై దొంగతనాలు సులుగా చేయవచ్చని నిర్ణయించుకున్నారన్నారు. అర్ధరాత్రులు, జనం లేని ప్రదేశాలు ఎంచుకొని పలు గ్రామాల్లో రైతులు తమ పొలాలకు అమర్చిన ట్రాన్స్‌ఫార్మర్ పగులగొట్టి అందులోని రాగి తీగను తీసుకొని వెళ్లి అమ్ముకొనేవారు. అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో 2023 జనవరి నుంచి సెప్టెంబర్ వరకు తండ్రీకొడుకులు ఇద్దరు జే పంగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 12 ట్రాన్స్‌ఫార్మర్లు, కొరిశపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో 2 ట్రాన్స్‌ఫార్మర్‌లు, మేదరమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 2 ట్రాన్స్‌ఫార్మర్లు దొంగిలించారు. ఈ పరిధిలో మొత్తం 12 నేరాలు చేసి 16 ట్రాన్స్‌ఫార్మర్లు పగులగొట్టి, అందులో అయిల్ కింద పారబోసి, 70 కేజీలు రాగితీగ, 10 కేజీల అల్యూమినియం తీగను దొంగిలించారు. ఈ దొంగిలించిన వాటిని అలవలపాడు గ్రామ శివారులో ఉన్న ఇటుకల బట్టిలోని పాడుబడిన రేకుల షెడ్డులో దాచిపెట్టేవారు. వీరిపై రేణింగవరం పోలీస్ స్టేషన్ పరిధిలో 8 కేసులు, కొరిశపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో 2, మేదరమెట్ల స్టేషన్ పరిధిలో 2 కేసుల నమోదు అయినట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి 75 కేజీలు రాగి తీగ, 10 కేజీల అల్యూమినియం తీగను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ చీరాల ఎస్‌డీపీఓ ఎస్ ప్రసాద్, అద్దంకి రూరల్ సీఐ ఆర్ ఉమేష్‌లు మంచి ప్రతిభను కనపరిచి నిందుతులను పట్టుకున్న రేణింగవరం ఎస్సై కేకే తిరుపతిరావు, సిబ్బంది చిరంజీవి, విజయ్‌కుమార్, మత్తయ్య, వెంకటేశ్వర్లు, వెంకట్రావులను అభినందించారు.

గురజాడ కన్యాశుల్కం నాటకం గొప్పది



మాట్లాడుతున్న హెచ్‌ఎం వీరాంజనేయులు

చీరాల అర్బన్: మహాకవి గురజాడ అప్పారావు 161వ జయంతిని గురువారం జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి అన్నారు. జనవిజ్ఞాన వేదిక సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని విఠల్‌నగర్‌లోని ఎస్‌ఏఆర్‌ఆర్‌ఎం హైస్కూల్‌లో గురజాడ అప్పారావు జయంతిని నిర్వహించారు. హెచ్‌ఎం కె.వీరాంజనేయులు మాట్లాడుతూ 1910లో గురజాడ రచించిన దేశభక్తి గీతం నేటి సమకాలీన సమాజానికి మహోన్నత సందేశమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధారాణి, పి.శ్రీనివాసరావు, సిహెచ్‌విఎల్ భవాని, టి.అనూష, జి.రామిరెడ్డి, వి.మల్లికార్జునరావు, సుభాని పాల్గొన్నారు.

13 మందిపై కేసులు నమోదు

బల్లికుర: రాష్ట్రంలో 30 యాక్ట్ అమలులో ఉన్నా కొవ్వొత్తులతో స్థానిక బస్టాప్ వద్ద నుంచి నిరసనగా తరలిరాగా సుమోటోగా కేసులు నమోదు చేసినట్లు బల్లికురవ పోలీస్‌స్టేషన్ ఎస్సై సీ. బాలకృష్ణ గురువారం తెలిపారు. బుధవారం రాత్రి మండలంలోని కొమ్మినేనివారిపాలెం గ్రామంలోని బస్టాండ్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహం ముందు అదే గ్రామానికి చెందిన ఏల్చూరి శ్రీనివాసరావు మరో 12 మంది కొవ్వొత్తులతో చంద్రబాబు అరెస్టుకు నిరసన చేపడుతున్నందున కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99122 25431

చీరాల డివిజన్
90101 55593 (చీరాల)

Office mail : sakshiongads@gmail.com